క్లుప్తంగా

మత్స్యసాగుబడితో లాభాలు

జంపని(వేమూరు): మత్స్య సాగుబడిలో లాభాలు పొందవచ్చని దోనేపూడి మత్స్య సహాయకురాలు కె.రత్న కుమారి పేర్కొన్నారు. జంపని రైతు భరోసా కేంద్రంలో ఫిషర్‌మెన్ కో ఆపరేటివ్ సొసైటీ సభ్యుల సమావేశం శనివారం నిర్వహించారు. డాక్టర్ వైఎస్సార్ మత్స్య సాగుబడి కార్యక్రమంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కూడిపూడి మత్స్య శాఖ అధికారి జె.మహిజ పాల్గొన్నారు.

రేపు మండల పరిషత్ సమావేశం

చుండూరు(వేమూరు): చుండూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ టి.సుగుణమ్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీటీసీ సభ్యులు, అధికారులు హాజరు కావాలని కోరారు.

భట్టిప్రోలు చేరిన ఐక్యతా విజయ పథం యాత్ర

భట్టిప్రోలు: పేదరికం నుంచి పేద జన విముక్తే ధ్యేయంగా ఐకమత్యమే లక్ష్యంగా ఏపీ మాజీ ప్రభుత్వ కార్యదర్శి విజయ్ కుమార్ (విశ్రాంత ఐఏఎస్) చేపట్టిన ఐక్యతా విజయ పథం యాత్ర శనివారం భట్టిప్రోలుకు చేరింది. విజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ఈ యాత్ర చేపట్టినట్లు తెలిపారు. నెల్లూరు జిల్లా తడ నుంచి ప్రారంభమైన ఈ యాత్ర నేటికి 76వ రోజుకు చేరిందని ఇప్పటి వరకు 140 కిలోమీటర్లు పాదయాత్ర చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు పూరేటి మాణిక్యారావు, జడా రవీంద్రబాబు, గుండాల సునీల్‌బాబు, మోషే పాల్గొన్నారు.

త్రోబాల్ జట్టుకు బాబి ఎంపిక

తెనాలిఅర్బన్: రాష్ట్ర స్థాయి త్రోబాల్ అండర్-19 విభాగం జట్టుకు తెనాలిలోని ఎస్ఎస్ఎస్ఎంహెచ్ స్కూల్‌కు చెందిన ఏడో తరగతి విద్యార్థి కీలాటి బాబి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు పి.రాజకిషోర్ తెలిపారు. అతనిని, కోచ్ ఎం.శ్రీనివాసరావులను శనివారం పాఠశాల ఆవరణలో వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ గెడ్డేటి సురేంద్ర, ఉపాధ్యాయులు అభినందించి బహుమతులు అందించారు. అలాగే గుమ్మడి సాంబశివరావు సహకారంతో అథ్లెటిక్స్, త్రోబాల్, పుట్ బాల్ ఆడే విద్యార్థులు 12 మందికి స్పోర్ట్స్ డ్రస్సులను ఉచితంగా అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాద్, రాయన్న, శర్మ, ప్రసూనాదేవి, జాన్ బీ, వెంకట్, మనోజ్, ప్రేమ్, ఆదిలక్ష్మి, వెంకటరమణ, హరినాథ్ పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోండి



తెనాలిఅర్బన్: ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని వాటిని సాధించే దిశగా విద్యార్థులు అడుగులు వేయాలని నెహ్రూ నికేతన్ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ దాసరి మురళీకాంత్, చైతన్య జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి.తిరుపతిరావు పేర్కొన్నారు. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఎన్ఆర్‌కే అండ్ కేఎస్ఆర్ గుప్తా డిగ్రీ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గోగినేని విజయ కృష్ణ, కె.శ్రీనివాసరావు, నన్నపనేని సునీల్, పొట్టి శ్రీరాములు విద్యా సంస్థల మేనేజర్ ధూళిపాళ్ల శ్రీనివాసరావు, అధ్యాపకులు ఎం.దశరథరామిరెడ్డి, కేవీ రవికుమార్, షేక్ రఫీ, ఎ.నాగరాజు, టీజీ కళావతి, ఆర్‌వీ సునీత, శ్రీవిద్య పాల్గొన్నారు.

రుణాలను సద్వినియోగం చేసుకోండి

తెనాలిఅర్బన్: వివిధ కార్పొరేషన్ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రేమ కుమారి సూచించారు. మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో శనివారం లబ్ధిదారులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఐదు గ్రూప్‌లకు స్వచ్ఛంద్ర కార్పొషన్ సహకారంతో సెప్టిక్ ట్యాంక్ వాహనాలు మంజూరు చేయటం జరిగిందన్నారు. సమావేశంలో మెప్మా సీఎంఎం మాధవరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాలను సక్రమంగా నిర్వహించాలి

రేపల్లె: ఓటర్ల జాబితా వివరాలను బీఎల్వోలు సక్రమంగా పరిశీలించాలని తహసీల్దార్ డి.మల్లికార్జునరావు అన్నారు. ఓటర్ల జాబితాలపై మండలంలోని వివిధ గ్రామాలలో నిర్వహిస్తున్న స్పెషల్ క్యాంప్‌ను శనివారం ఆయన పరిశీలించి బీఎల్వోలకు పలుసూచనలు చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ స్పెషల్ క్యాంప్ శనివారం, ఆదివారం రెండు రోజులలో నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ క్యాంప్‌లో బూత్‌లెవల్ అధికారులు ఇంటింటికి వెళ్లి ఓటర్ల జాబితాల ప్రకారం ఆయా ఓటర్లు ఉన్నదిలేనిది క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. డబుల్ ఎంట్రీలను సరిచేయాలని కోరారు. మృతులు ఎవరైనా ఉంటే ఫారం 7 ద్వారా ఆయా ఓట్లను తొలగించాలన్నారు. అదే విధంగా బూత్ లెవల్ కార్యాలయంలో ఓటర్ల జాబితాలను ఉంచటం జరిగిందని, ఓటర్లు తమ వివరాలను చూసుకుని అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని చెప్పారు. ఈ సందర్భంగా పేటేరు, గుడ్డికాయలంక, కారుమూరు గ్రామాలలో పర్యటించి ఎన్నికల జాబితా వివరాలను పరిశీలించారు.



గుడ్డికాయలంక గ్రామంలో ఓటర్ల జాబితాను పరిశీలిస్తున్న తహసీల్దార్ మల్లికార్జునరావు

జిల్లా హ్యాండ్ బాల్ జట్టుకు ముగ్గురు ఎంపిక

కొల్లూరు: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న అండర్- 14 రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టుకు కొల్లూరు విద్యార్థులు ముగ్గురు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.నాగపాప తెలిపారు. నారాకోడూరులో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ కనబర్చిన కొల్లూరు బాలురోన్నత పాఠశాలకు చెందిన పార్థసారథి, మధుప్రకాష్, సాల్మన్ విజయవాడలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించనున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా ముగ్గురు క్రీడాకారులను, వ్యాయామోపాధ్యాయుడు పెదపూడి నాగేశ్వరరావును ఉపాధ్యాయులు అభినందించారు.



హ్యాండ్ బాల్ జట్టుకు ఎంపికైన విద్యార్థులతో హెచ్ఎం నాగపాప, పీఈటీ

ఓటరు జాబితాలో తప్పులు దొర్లితే చర్యలు

తహసీల్దార్ రవిబాబు

తెనాలిరూరల్: ఓటరు జాబితాలో తప్పులు ఉంటూ సంబంధిత బీఎల్ఓలు, బీఎల్ఏలు, ఆపరేటర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ కె.రవిబాబు హెచ్చరించారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పుల ప్రత్యేక క్యాంపును నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో శనివారం నిర్వహించారు. బీఎల్ఓలు, బీఎల్ఏలు తప్పనిసరిగా పోలింగ్ కేంద్రల వద్ద శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు అందుబాటులో ఉండాలని ఇప్పటికే ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. తెనాలి పట్టణం, మండలంలోని కేంద్రాలను తహసీల్దార్ తనిఖీ చేశారు. కొన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లతో మాట్లాడి వారి అర్జీలను తహసీల్దార్ స్వీకరించారు.



అర్జీ స్వీకరిస్తున్న తహసీల్దార్ రవిబాబు

కొల్లిపర: ఓటర్ల జాబితాలో పేర్లు తప్పులు ఉంటే వాటిని సరి చేయించుకోవాలని తహసీల్దారు నాంచారయ్య అన్నారు. మండల పరిధిలోని తూములూరు, మున్నంగి, వల్లభాపురం, కొల్లిపర గ్రామాల్లో ఓటరు నమోదు కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఏఎస్ఓ మనోహర్‌రెడ్డి, ఆర్ఐ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వాహనచోదకులకు రూ. 1.23 లక్షల జరిమానా

తెనాలిరూరల్: రవాణా శాఖ, ట్రాఫిక్ పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో వాహన తనిఖీల ప్రత్యేక డ్రైవ్‌ను శనివారం సాయంత్రం నిర్వహించారు. స్థానిక వీఎస్సార్ అండ్ ఎన్‌వీఆర్ కళాశాల సమీపంలోని మహా గణపతి విగ్రహం వద్ద నిర్వహించిన తనిఖీల్లో ప్రాంతీయ రవాణా అధికారి కె.ప్రసాద్, మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ టి.రాఘవరావు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎస్‌బీ మధుసూదనరావు, ట్రాఫిక్ ఎస్ఐ బి.శివరామయ్య, వన్ టౌన్, టూ టౌన్ ఎస్ఐలు సుబ్బయ్య, రమేష్‌బాబు, వీరి సిబ్బందితో కలసి ద్విచక్ర వాహనాలను తనిఖీ చేశారు. అటుగా రాకపోకలు సాగిస్తున్న వాహనాలను ఆపి రికార్డులు పరిశీలించారు. సరైన పత్రాలు లేని 21 వాహనాలను గుర్తించి కేసులు నమోదు చేశారు. వాహనదారులకు రూ.1.23 లక్షల జరిమానా విధించారు.



వాహన తనిఖీల్లో పాల్గొన్న అధికారులు

చోరీలకు పాల్పడుతున్న ఐదుగురి అరెస్ట్

తెనాలిరూరల్: చెడు వ్యసనాలకు బానిసలై చిల్లర దొంగతనాలకు పాల్పడుతున్న ఐదుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులోల ముగ్గురు బాలురు ఉన్నారు. స్థానిక త్రీ టౌన్ సర్కిల్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సీఐ ఎస్.రమేష్‌బాబు వివరాలను వెల్లడించారు. పట్టణ ఇస్లాంపేటకు చెందిన షేక్ అమరుల్లా, షేక్ మొహిద్దీన్ మరో ముగ్గురు బాలురు ముఠాగా ఏర్పడ్డారు. చెడు వ్యసనాలకు బానిసలైన వీరు తరచూ చోరీలకు పాల్పడతూ వస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి ఓ ఆటో బ్యాటరీని చోరీ చేసి తీసుకెళుతుండగా వీఎస్సార్ అండ్ఎన్‌వీఆర్ కళాశాల వద్ద తనిఖీల్లో త్రీటౌన్ సిబ్బందికి తారసపడ్డారు. అనుమానాస్పదంగా ఉండడంతో పోలీసులు వీరిని అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో విచారించారు. తెనాలి ప్రభుత్వ వైద్యశాల రోడ్డులో నడచి వెళుతునన ఓ వ్యక్తిపై దాడి చేసి సెల్‌ఫోన్, నగదు అపహరించుకెళ్లినట్టు ఒప్పుకున్నారు. అలానే ఓ ఇంట్లో ఆక్టివా వాహనం చోరీ చేసినట్టు అంగీకరించారు. నిందితులు తెలిపిన సమాచారం మేరకు సెల్‌ఫోన్, ఆక్టివా బైక్, ఆటో బ్యాటరీలను స్వాధీనం చేసుకున్నారు. సమావేశంలో ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఏఎస్ఐ రమేష్, క్రైం పార్టీ సిబ్బంది మార్పు వెంకయ్య, మురళి ఉన్నారు.

మజూరి పెంచాలని చేనేత కార్మికుల ప్రదర్శన

మంగళగిరి: మజూరి పెంచాలంటూ చేనేత కార్మిక సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యాన శనివారం పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. పాత మంగళగిరి భావనాఋషి కల్యాణ మండపం నుంచి ప్రారంభమైన ప్రదర్శన పట్టణంలో ప్రధాన వీధుల గుండా సాగి షరాఫ్ బజార్‌లోని చేనేత వస్త్ర ఉత్పత్తిదారుల సంఘం కార్యాలయం వద్దకు చేరుకుంది. సమన్వయ కమిటీ నాయకులు చేనేత వస్త్ర ఉత్పత్తిదారుల సంఘం కార్యదర్శి రావెల శివసత్యనారాయణను కలిసి వినతి పత్రం అందజేశారు. గత రెండు సంవత్సరాలలో పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికుల మజూరి 50 శాతం పెంచాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన సత్యనారాయణ వస్త్ర ఉత్పత్తిదారుల సంఘం సమావేశం నిర్వహించి కార్మికుల సమస్యలపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపినట్లు సమన్వయకమిటీ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘాల సమన్వయ కమిటీ నాయకులు పిల్లలమర్రి బాలకృష్ణ, రామనాథం పూర్ణచంద్రరావు, భీమిశెట్టి బాలతేడేరు, గుత్తికొండ ధనుంజయరావు, జంజనం వెంకటసుబ్బారావు, పిల్లలమర్రి నాగేశ్వరరావు, బత్తూరి మోహనరావు, కూరపాటి కోటేశ్వరరావు, వి దుర్గాప్రసాద్, డోకిపర్తి రామారావు, సాధు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో నీరు అందించాలి

పొన్నెకల్లు(తాడికొండ): వర్షం లేక ఎండిపోతున్న మిర్చి పంటలకు ప్రభుత్వం సకాలంలో నీరందించాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి కోరారు. తాడికొండ మండలం పొన్నెకల్లు, రావెల, గ్రామాల్లో మిర్చి పంటను ఆయన శనివారం పరిశీలించారు.

ఉచిత కంటి వైద్యశిబిరం

భట్టిప్రోలు: కోల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఫోకస్ కంటి వైద్యశాల(రేపల్లె) సహకారంతో శనివారం ఆర్‌సీఎం చర్చి రోడ్డులోని జ్యోతి హెల్త్ సెంటర్‌లో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. కంటి వైద్యశాల నిపుణులు సముద్రాల రాజేష్ ఆధ్వర్యంలో బృందం సభ్యులు కంటి పరీక్షలు నిర్వహించారు. 400 మందికి కళ్ల జోళ్లు పంపిణీ చేశారు. 25 మందిని కంటి శస్త్ర చికిత్సకు సిఫార్స్ చేశారు. కార్యక్రమంలో ఆర్‌సీఎం చర్చి విచారణ గురువు రవికుమార్, సహాయక గురువు మార్టిన్, కోల్పింగ్ సొసైటీ సంస్థ డైరెక్టర్ ఫాదర్ అబ్రహం, జ్యోతి హెల్త్ సెంటర్ నిర్వాహకులు సిస్టర్ సహాయ రెజి, ఎస్తేరమ్మ, సోఫియా, సహృదయ సంస్థ అధ్యక్షులు సుద్దపల్లి బాబ్జి, కార్యదర్శి అత్తోట డేవిడ్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజారక్షణ భేరి

రేపల్లె రూరల్: ప్రజల సమస్యల పరిష్కారానికే సీపీఎం ఆధ్వర్యంలో విజయవాడలో ఈ నెల 15వ తేదీన ప్రజారక్షణ భేరి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సీపీఎం పట్టణ కార్యదర్శి మణిలాల్ అన్నారు. ప్రజారక్షణభేరీని విజయవంతం చేయాలని కోరుతూ పట్టణంలో శనివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు రమేష్, ఆశీర్వాదం, వామో, కిషోర్, సూర్యప్రకాశ్‌రావు, మరియదాసు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

పెనుమర్రు(వేమూరు): గ్రామాన్ని వివాద రహితగా తీర్చిదిద్దేందుకు ఉచిత న్యాయ సహాయ, సలహాలు ఇవ్వడం జరుగుతుందని న్యాయవాది పేటేటి ఆదియ్య అన్నారు. వేమూరు మండలంలోని పెనుమర్రు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉచిత న్యాయ సహాయం కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న వివాదాలు గుర్తించి కోర్టు దృష్టికి తీసుకి తీసుకెళ్లడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఎస్ఐ నాగరాజు, బి.రవీంద్ర, వెంకట రెడ్డి, మహిళ పోలీసు లావణ్య పాల్గొన్నారు.

జేఎంజే కళాశాలలో దంత వైద్య శిబిరం

తెనాలిఅర్బన్: జేఎంజే కళాశాలలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. సిరి డెంటల్ హాస్పిటల్ సహకారంతో నిర్వహించిన శిబిరంలో డాక్టర్ హెహనాజ్, డాక్టర్ సల్మాలు పరీక్షలు చేశారు. అనంతరం దంతాల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హాస్పిటల్ ఎండీ సిహెచ్.బాలస్వామి, మేనేజర్ జగదీష్, కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ షైనీ, వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ అమూల్ మేరి, అధ్యాపకులు డాక్టర్ కె.అరుణ సుజాత, డాక్టర్ కె.నిర్మలజ్యోతి పాల్గొన్నారు.

వాషింగ్ మెషిన్ బహూకరణ

తెనాలిరూరల్: చెంచుపేటలోని యేల్చూరి అమ్మ చారిటబుల్ ట్రస్ట్‌కు పట్టణానికి చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఐక్య వేదిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సిరిగిరి శంకర్ రెడ్డి దాతృత్వంతో సమకూర్చిన వాషిగ్ మెషిన్‌ను బహూకరించారు. తెనాలి తహసీల్దార్ కార్యాలయలలో తహసీల్దార్ కె.రవిబాబు చేతుల మీదుగా ట్రస్ట్ నిర్వాహకురాలు నాగలక్ష్మికి అందజేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఐక్య వేదిక వ్యవస్థాపకుడు, వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి అక్కిదాసు కిరణ్‌కుమార్, కౌన్సిలర్లు యాతాటి అనిల్, షేక్ దుబాయ్ బాబు, జూపల్లి వంశీ, కుర్ర జస్వంత్, నాగరాజు, నూక లక్ష్మి, సలీం, యోగేస్ పాల్గొన్నారు.

కరకట్టపై వెంబడి ముళ్లపొదలు తొలగింపు

కొల్లిపర: మండల పరిధిలోని వల్లభాపురం, మున్నంగి, పిడపర్తిపాలెం, కొల్లిపర, హనుమాన్‌పాలెం సమీపంలో రేపల్లె కరకట్టపై ముళ్ల పొదలు గుబురుగా మారడంతో పాటు తరచూ వాహనదారులు ప్రమాదాలకు గురికావడంతో ఎస్ఐ రవీంద్రరెడ్డి స్పందించి శనివారం పొక్లెయిన్‌తో తొలగింపు చర్యలు చేపట్టారు. ఈసందర్భంగా రవీంద్రరెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ముళ్ల చెట్లను తొలగించడం జరిగిందన్నారు.

ఆక్వాసాగులో యాజమాన్య పద్ధతులు పాటించాలి

నిజాంపట్నం: ఆక్వా సాగులో నీటి యాజమాన్య పద్ధతులు, మెలకువలు పాటించి సాగు చేయాలని ఎఫ్‌డీఓ సాయి సందీప్ కోరారు. నిజాంపట్నం సచివాలయం-1 పరిధిలోని కొల్లాటి ధానమూర్తి ఆక్వా చెరువుల వద్ద మత్స్య సాగుబడి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎప్పటికప్పుడు నీటి నాణ్యత పరీక్షలను గుర్తింపు పొందిన ల్యాబ్‌లలో చేయించి తాగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శుద్ధిచేసిన నీటిని వినియోగించడం ద్వారా వ్యాధులను అరికట్ట వచ్చని తెలిపారు. చెరువు చుట్టూ తప్పనిసరిగా ఒక మీటర్ ఎత్తులో ఫెన్సింగ్ ఉండాలని, దీని ద్వారా పీతలు బయటకు రాకుండా ఉంటాయని తెలిపారు. ప్రస్తుతం మార్కెట్‌లో కేజీ బరువు గత పీత రూ.1800 నుంచి రూ.2200 వరకూ ధర ఉందని పేర్కొన్నారు.అదే విధంగా కిలో కన్నా తక్కువ బరువున్న పీత రూ.700, 500 గ్రాముల బరువు కన్నా తక్కువ ఉన్న పీత రూ.530 ధర ఉందని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ మత్స్యశాఖ సహాయకులు టి.రామకోటేశ్వరమ్మ, బ్రహ్మం, గోపీ సాయి పాల్గొన్నారు.



చెరువు వద్ద మత్స్య సాగుబడి కార్యక్రమం నిర్వహిస్తున్న అధికారులు

వలివేరు పాల సొసైటీ అధ్యక్షుడిగా శ్రీనివాసరెడ్డి

చుండూరు(భట్టిప్రోలు): చుండూరు మండలం వలివేరు పాల ఉత్పత్తి దారుల సహకార సంఘానికి శనివారం జరిగిన ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ బలపరచిన అభ్యర్థులు ఘన విజయం సాధించారు. ఎన్నికల అధికారి సమక్షంలో ఏకగ్రీవంగా పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం అధ్యక్షుడిగా ఈమని శ్రీనివాసరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డైరెక్టర్లుగా కారుమూరు అన్నపూర్ణమ్మ, సీహెచ్‌జ నళిని కుమారిలు ఏకగ్రీవం కాగా ఈమని శ్రీనివాసరెడ్డి, ఉయ్యూరి శ్రీధర్‌రెడ్డి, అమృతలూరి ఆదియ్య, తుమ్మా సందీప్ రెడ్డి, చీడపూడి నాగిరెడ్డి, భూంపల్లి వెంకట నరసింహారెడ్డి, చీడెపూడి దామోదరరెడ్డి గెలుపొందారు.



ఎన్నికైన డైరెక్టర్లతో అధ్యక్షులు ఈమని శ్రీనివాసరెడ్డి

పేద ప్రజలకు మేలు చేస్తున్న సీఎం వైఎస్ జగన్

తెనాలిఅర్బన్: పేద ప్రజలకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో మేలు చేస్తున్నారని 33వ వార్డు వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ మొఘల్ అహ్మద్ బేగ్ పేర్కొన్నారు. బాలాజీరావుపేట మహేంద్ర కాలనీలోని మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్ ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంప్ పరిశీలించారు. వైద్యులు డాక్టర్ దేవికా వాణి, డాక్టర్ వి.రేష్మా, డాక్టర్ ఎ.విజయ్ కృష్ణ, డాక్టర్ వి.మహిత రోగులకు వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఏసీపీ సుబ్బారావు, డీపీఎం జంగం శ్యామ్, ఆరోగ్య విస్తరణాధికారి అందే బాలచంద్రమౌళి, సూపర్ వైజర్ నాగమల్లేశ్వరరావు, హెచ్‌వీ ఎన్.లక్ష్మి, దాసరి విజయ కుమారి, బాషీద్, టీబీ సూపర్‌వైజర్ రవికుమార్ పాల్గొన్నారు.

పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా పీఎల్‌జీ

తెనాలి: రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్, తెనాలి ప్రధాన కార్యదర్శిగా పీఎల్‌జీ సూర్యప్రకాశరావును శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇప్పటి వరకు ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలో ఉన్న బొమ్మదేవర వెంకటేశ్వరరావు ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. సంఘ కార్యాలయంలో ఏర్పాటైన కార్యవర్గ సమావేశంలో వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో సంఘానికి వెంకటేశ్వరరావు తోడ్పాటును ఈ సందర్భంగా సంఘ నేతలు స్మరించుకున్నారు. అనంతరం సూర్యప్రకాశరావును ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. రానున్న జనవరి మాసం నుంచి కార్యవర్గ సమావేశం, సాధారణ సమావేశం ప్రతి నెల నాలుగో తేదీన జరపాలని తీర్మానం చేశారు. సహాధ్యక్షుడు గరికపాటి సుబ్బారావు, అజ్గర్ ఆలీ, సోమయ్యశాస్త్రి, పూర్ణచంద్రరావు, కోటి హరనాథ్‌బాబు, ప్రసాద్, కోశాధికారి హృదయరాజు మాట్లాడారు.

క్విజ్ పోటీలు

తెనాలి: భారత వికాస్ పరిషత్, తెనాలి శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రియదర్శిని కాలేజీలో శనివారం భారత్ కే జానో(భారతదేశం గురించి తెలుసుకోండి) పేరుతో క్విజ్ పోటీలు నిర్వహించారు. జూనియర్/ సీనియర్ విభాగాల్లో ఈ పోటీలను జరిపారు. పలు ప్రభుత్వ/ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో సీనియర్ విభాగంలో డాక్టర్ కేకేఆర్ గౌతమ్ విద్యార్థులు కె.అజితప్రియ, పి.ప్రభాకర్ ప్రథమ బహుమతిని గెలిచారు. గుంటూరులో ఈనెల 19న జరగనున్న రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలకు ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ కె.శ్రీనివాసరావు తెలిపారు.

ఉద్యోగుల హెచ్ఆర్ఏ పెంపు హర్షణీయం

మంగళగిరి: మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఉద్యోగుల హెచ్ఆర్ఏ పెంపు హర్షనీయమని ఏపీ ఎన్జీవో సంఘం నాయకులు పేర్కొన్నారు. ఉద్యోగుల హెచ్ఆర్ఏ 12 శాతం నుంచి 16 శాతం పెంచుతూ ప్రభుత్వం జీవో విడుదల చేసిన నేపథ్యంలో శనివారం ఎన్జీవో సంఘం నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ ఏర్పడిన నాటి నుంచి హెచ్ఆర్ఏ 12 శాతం 16 శాతానికి పెంచాలని కోరుతున్నామని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు చొరవ అభినందనీయమన్నారు. 4వేల నుంచి 4500 మంది ప్రభుత్వ ఉద్యోగులకు లబ్ధి చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో ఏపీ ఎన్జీవో అసోసియేషన్ మంగళగిరి తాలుకా యూనిట్ అధ్యక్షుడు కె శ్రీరాములు, కార్యదర్శి డి బాలనాగేశ్వరరావు, సహాయ అధ్యక్షుడు ఆళ్ల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు గజ్జలకొండ నాగబ్రహ్మం, ఎస్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన నాట్యస్వర పోటీలు

మంగళగిరి: మండలంలోని నీరుకొండ గ్రామంలో ఉన్న ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో రెండు రోజులపాటు నిర్వహించిన నాట్యస్వర పోటీలు శనివారం ముగిశాయి. పోటీలలో ఎస్ఆర్ఎం, వీఐటి, పీబి సిద్దార్థ, వీవీవిటి యూనివర్సిటీల నుంచి 80 మంది ఇంజినీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు. శాస్త్రనృత్య పోటీలలో వీఐటీ యూనివర్సిటికి చెందిన లాస్య టీమ్ ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. క్లాసికల్, వెస్ట్రన్, సంగీత నృత్య పోటీలను యూనివర్సిటీ రిజస్ట్రార్ డాక్టర్ ప్రేమ్‌కుమార్ ప్రారంభించారు. డాక్టర్‌లు సునీత, విశ్వనాథ్, నయంతస్ ఠాకూర్, వెంకటరత్నం న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. శాస్త్రీయ సంగీత పోటీల్లో(సోలో) సిద్దార్థ కళాశాల, ఎస్ఆర్ఎంలకు చెందిన శివానంద లక్ష్మి, అశ్వర్థ లక్ష్మిలు మొదటి రెండు స్థానాలు పొందారు. నృత్య పోటీలలో వీఐటీ యూనివర్సిటీకి చెందిన శ్రేయకుమార్, పి అతినాలు బహుమతులు దక్కించుకున్నారు.

వంద దేశాల్లో శాంతి సద్భావన యాత్ర



తెనాలి: ఉత్తర అమెరికా తెలుగు సంఘం, వంద తెలుగు సంఘాల ఆధ్వర్యంలో వందే విశ్వమాతరం పేరుతో వంద దేశాల్లో నిర్వహిస్తున్న శాంతి సద్భావన యాత్ర పోస్టర్‌ను శనివారం స్థానిక శాఖాగ్రంథాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమ తెనాలి కన్వీనర్ డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, వెంపటి సత్యనారయణ, ఈఎల్‌వీ అప్పారావు, నూతలపాటి నాగేశ్వరరావు, గ్రంథాలయ అధికారి కావూరి రమాదేవి, ఆళ్ల నాగేశ్వరరావు, ఆరాధ్యుల కన్నా పాల్గొన్నారు. శత శతకకర్త చిగురుమళ్ల శ్రీనివాస్ నిర్వహణలో జరిగే ఈ యాత్ర ఈనెల 9న ఆఫ్రికాలోని బోట్స్‌వానాలోని ఇండియన్ హైకమిషన్ కార్యాలయంలో ప్రారంభం కానుందని డాక్టర్ అయినాల వెల్లడించారు.